ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -92 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 21 జులై 2026

# ఉద్రిక్తంగా పార్లమెంట్ మార్చ్



## యువతపై లాఠీచార్జీ, టియర్‌గ్యాస్, వాటర్‌కెనాన్స్ ప్రయోగం

- ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ నిలిపివేత
- లాఠీదెబ్బలు తింటూనే పార్లమెంట్ సమీపంలోకి దూసుకెళ్లిన ఆందోళన కారులు ఉలిక్కిపడిన కేంద్రం
- సీజేపీ నేతలతో కేంద్రమంత్రుల చర్చలు
- అమిత్‌షాతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ
- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన విద్యార్థులు
- జాతీయ జెండాలు, అంబేద్కర్, భగత్ సింగ్, మహాత్మాగాంధీ చిత్ర పటాలతో యువత
- ఆస్పత్రిలో సోనమ్ వాంగ్ చుక్ దీక్ష కొనసాగింపు
- అబిజీత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ నేతలు ఆదర్శ్,

**న్యూఢిల్లీ,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి మిగతా 2లో.



# విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

## పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగాలి

దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. మిగతా 2లో.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా నాయకుల భేటీ

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ... నిరసనకారులపై లాఠీఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ
- డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల మిగతా 2లో.



# త్రిపుర డీజీపీ ఆత్మహత్య..

- పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలోనే ఘటన
- తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక నిర్ధారణ
- ఘటనా స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి మాణిక్ సాహా




**అగర్తలా,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** త్రిపుర రాష్ట్ర పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అనురాగ్ సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. అగర్తలలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లోనే ఆయన తుపాకితో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. మిగతా 2లో.

# విద్యార్థులపై దాడి అప్రజాస్వామికం

- స్పందించిన రాహుల్ గాంధీ
- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్



# సేవల సులభతరానికే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం
- డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం
- దీపం-2.0 లబ్దిదారులకు నిర్ధారిత తేదీల్లో నగదు జమ
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని... దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. మిగతా 2లో.



# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య
- షైనింగ్ స్టార్స్ 2026 కార్యక్రమంలో మంత్రి అనగాని



**తిరుపతి,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం తిరుపతిలో జరిగిన షైనింగ్ స్టార్స్ 2026 కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల ద్వారా ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యా సామగ్రిని అందిస్తున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని పెంచి విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో నిలిచిపోయిన ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించామన్నారు. మిగతా 2లో.

# తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదు

- రాజ్యసభలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాతపూర్వక సమాధానం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-1కు రూ.1,204 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ఏపీలో ఎలాంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో కొత్తగా ఎటువంటి మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు. మిగతా 2లో.



# సంక్షోభంలో సేద్యం

- కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలు -కన్నెపల్లి మోటార్లను ఆన్ చేయని సీఎం రేవంత్‌రెడ్డి
- రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధం : కేటీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన (బాన్సువాడ ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్



ప్రజా రిపబ్లిక్
RNI No:/2023/87888



# విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

**మొదటిపేజీ తరువాయి**

స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# ఉద్రిక్తంగా పార్లమెంట్ మార్చ్

**మొదటిపేజీ తరువాయి**

ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

# సేవల సులభతరానికే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.

**సేవల సులభతరానికే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారనే అంశం సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రం--ాఖలను ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రైవేటీకరణ ఎంత మాత్రమూ కాదు. పాస్ పోర్టు సేవా కేంద్రాల తరహాలోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు పని చేస్తాయి. పాస్ పోర్టు సేవా కేంద్రాల పనితీరు ఏ విధంగా జరుగుతుందోడ ఆ తర్వాత ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో వివరించండి. పాస్ పోర్టు సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక పాస్ పోర్టు ప్రాసెసింగ్ అనేది చాలా సులువైంది. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పనితీరు ఉంటుంది. అయితే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే లాభాలను వివరించాలి. అలాగే డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతాం. దీపం-2.0 పథక లబ్ధిదారులకు ఇచ్చే సబ్సిడీని క్రమపద్ధతిలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్సిడీని నిర్ధారిత తేదీల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ-ఆర్థిక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి అమలు చేయాలి"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**లిటిగెంట్ పిటిషనర్లకు కౌన్సెలింగ్**

"లిటిగెంట్ పిటిషనర్లను ఏ విధంగా కట్టడి చేయాలి. ఎలాంటి ప్రజా ప్రయోజనం లేకుండా చేసే ఫిర్యాదు దారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా 81 మంది లిటిగెంట్ పిటిషనర్లు ఉన్నట్టు గుర్తించాం. వీరు సరాసరి ఒక్కొక్కరు 246 పిటిషన్లు పెడుతున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపించాలి. వారు పెట్టే అర్జీల్లో ప్రజా ప్రయోజనాలు ఉంటే వాటిని పరిశీలించాలి. ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేసే ఉద్దేశంతో పిటిషన్లు పెట్టే వారిని గుర్తించాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రాధాన్యతల వారీగా ఆర్థిక సమస్యలను పరిష్కరిద్దాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా ప్రస్తుతం 49 శాతం లోటు వర్షపాతం ఉంది. ఈ ప్రభావం నుంచి బయటపడేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. ఈ మేరకు రైతుల్లో అవగాహన కల్పించాలి. డ్రై క్రాప్స్ వేసేలా రైతులను ప్రొత్సహించండి. ఇదే సమయంలో వీబీ జీ రామ్ జీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి. జలధార పనులకు వీబీ జీ రామ్ జీ పనుల్ని అనుసంధానం చేయాలి. ప్రజాభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పని విధానం మార్చుకోవాలి. పరిపాలనా విధానాలను మెరుగుపరుచుకోవాలి. సమస్యలు ఉత్పన్నమయ్యాక చర్యలు తీసుకోవడంతోపాటు... ముందుగానే ఏయే సమస్యలు వస్తాయనే విషయాన్ని అంచనా వేసి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో సేద్యం

**కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలు -కన్నెపల్లి మోటార్లను ఆన్ చేయని సీఎం రేవంత్‌రెడ్డి**

**రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధం : కేటీఆర్**

**బీఆర్ఎస్‌లో చేరిన (బాన్సువాడ ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్**

**హైదరాబాద్ జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):**

కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలవుతుంటే కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీలో ఉంటే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలో పడుకుందని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాన్సువాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఒక 'చిచోరా'అని విమర్శించారు. ఆయనకు రైతులకు నీళ్లివ్వడం తెలియదనీ, ఢిల్లీకి మూటలు పంపడమే తెలుసని అన్నారు. ఎల్‌నినో వస్తుందని శాస్త్రవేత్తలు ఆర్నెల్ల ముందే హెచ్చరించినా ప్రభుత్వం స్పందించలేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు సమావేశాలు పెడితే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులు, సాగునీటి కొరత వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా తాము సిద్ధమని ప్రకటించారు. 70 వేల ఉద్యోగాల భర్తీపై తన సవాల్‌ను స్వీకరించే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు రుజువు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండాను ఎగరేసి పోచారం శ్రీనివాస్ రెడ్డిని విశ్వసించి గెలిపించారనీ, ఆయన ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. గాచారం బాగాలేకనే పోచారం వేరే దానికి పోయిండన్నారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడించడమే బీఆర్ఎస్ కార్యకర్తల లక్ష్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా రైతులకు నీళ్లు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపించారు. "ఇక్కడ నీళ్లు లేవంటారు. కానీ అదే నీళ్లు కిందకు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌లో మోటార్లు నడుస్తున్నాయి. వరంగల్‌లో దేవాదుల, ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. అక్కడ నీళ్లు ఉంటే ఇక్కడ ఎందుకు లేవు?" అని కేటీఆర్ ప్రశ్నించారు.




తెలంగాణ కోసం ప్రాణాలైనా ఇస్తామనీ, రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధమనీ, పంటలను ఎండబెట్టే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హనుమంత్ షిండే, జీవన్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా నాయకుల భేటీ

**మొదటిపేజీ తరువాయి**

పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు.సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

# విద్యార్థులపై దాడి అప్రజాస్వామికం

**న్యూఢిల్లీ,జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):**

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు.ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. "ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు" అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

# హజ్-2027 యాత్ర దరఖాస్తుకు గడువు పెంపు

**ఈనెల 24వ తేదీ వరకు గడువు పెంచిన కేంద్ర హజ్ కమిటీ**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):**



పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027 కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 24వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ గడువు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. కేంద్ర హజ్ కమిటీ పెంచిన నాలుగు రోజుల గడువును హాజీలు సద్వినియోగం చేసుకోవాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ కోరారు.హజ్ -2027 కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ గడువును నిర్ణయించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆన్ లైన్ దరఖాస్తుల ను పంపేందుకు గడువును మరో నాలుగు రోజులు పెంచుతూ కేంద్ర హజ్ కమిటీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు దరఖాస్తులు సమర్పించని వారు కేంద్ర హజ్ కమిటీ పెంచిన గడువు వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. గడువుకు ముందుగానే ఆన్ లైన్ ద్వారా హాజీ లు తమ పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఆ తరువాత గడువు పొడిగించబడదని మంత్రి ఫరూక్ సూచించారు.

# త్రిపుర డీజీపీ ఆత్మహత్య..

**మొదటిపేజీ తరువాయి**

డీజీపీ అనురాగ్ తన కార్యాలయంలోని బాత్రూంలో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. హుటాహుటీన ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ఈ అఘాయిత్యానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఈ ఘటనపై త్రిపుర ప్రభుత్వం కానీ, పోలీసు ఉన్నతాధికారులు కానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెంటనే పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

**మొదటిపేజీ తరువాయి**

సూపర్ సిక్స్ హామీలో భాగంగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని చెప్పారు. 'హెల్తీ- వెల్తీ- హ్యాపీ ఆంధప్రదేశ్' లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ నెల 24న జరిగే పేరెంట్-టీచర్ సమావేశాలను తల్లిదండ్రులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు విద్యార్థులపై పెట్టుబడి పెడితేనే రేపటి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతిభను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. విద్య ద్వారా తిరుపతి జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తిరుపతిని ఆధ్యాత్మికంగా, క్రీడలపరంగా, పారిశ్రామికంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి**

దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
మంగళవారం 21 జులై 2026

# ఆళ్లగడ్డలో దస్తావేజులేకరుల నిరసన దీక్ష

## నేటినుండి పది రోజుల పాటు పెన్ డౌన్ ప్రకటించిన దస్తావేజు లేకరులు




**ఆళ్లగడ్డ .జులై 20 (రిపబ్లిక్ న్యూస్ )** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 396జీవోను తక్షణమే రద్దు చేయాలనే డిమాండ్ తో నేటి నుండి పది రోజుల పాటు దస్తావేజు లేకరులు, కంప్యూటర్ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు, నిరసన కార్యక్రమం సోమవారం ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ కార్యాలయాల ప్రైవేటికరానపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 396 వల్ల ప్రభుత్వం నూతనంగా ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వాముల క్రింద పీపీపీ అనే పద్దతిలో ప్రభుత్వ రంగ సంస్థలైన రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ డిపార్టుమెంటు ను ప్రైవేటికరణ చేయడానికి రంగం సిద్ధం చేసింది ఈ విధానం వల్ల దస్తావేజు లేకరులకు తీవ్రమైన ఆటంకం ఇబ్బంది కలగనుంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొత్తం అన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేసే ఈ సెంటర్లకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలని పేరు పెట్టారు నిజానికి దస్తవేజుల తయారీలో పూర్వం నుండి కూడ దస్తవేజు లేకరుల పాత్ర ఉన్నప్పటికీ ఈ సెంటర్స్ ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో మెరుగైన వేగవంతమైన పద్దతిలో పని జరుగుతుందని ప్రభుత్వ వాదన ప్రభుత్వం ఈ విధానం కొనసాగిస్తే తము జీవనో పాధి పూర్తిగా కోల్పోయి రోడ్డున పడతామణి దస్తావేజు లేకరులు తీవ్ర మనోవేదన తో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు ప్రభుత్వం తీసుకొచ్చిన 396జీవో ను వెంటనే రద్దు చేసి ప్రస్తుతం వున్న పాత పద్ధతినె యధా తదంగా కొనసాగించాలి అని దస్తవేజు లేకరులు ప్రభుత్వాన్ని కోరారు ఈ నిరసన కార్యక్రమం లో దస్తావేజు లేకరులు జెబులున్ రాజేంద్ర ప్రసాద్, పత్తి రామసుబ్బయ్య, సంజీవరాయుడు, నాగేంద్ర, వెంకట సుబ్బయ్య, మధు, మహబూబ్ బాషా, నగరం బాషా, సహబుద్దీన్, మహమ్మద్ రఫీ, ప్రసాద్, విశ్వం, అశోక్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# రైతులు వేసుకున్న అన్ని రకాల పంటలన్నిటికీ పంటల బీమా ఆగస్టు 15 వరకు పొడగించాలి..

**-ఏపీ రైతు సంఘం**



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 20(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఓర్వకల్ మండల తహసిల్దార్ విద్యాసాగర్,కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో జూన్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో రైతులు కర్నూలు జిల్లా వ్యాప్తంగా వరీ, ఉల్లి వేరుశనగ,పత్తి,మొక్కజొన్న కంది, టమోటా, సజ్జ, కొర్ర జొన్నలు, రాగి మొదలైన పంటలు సాగు చేశారు. జులై నెలలో వర్షాలు కురవక పోవడంతో రైతులు వేసుకున్న పంటలన్నీ దెబ్బతిన్నాయి. ఆదుకోవాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సలహాలు ఇవ్వడం తప్ప ఆర్థికపరంగా రైతులకు సహాయ సహకారాలు అందించడం లేదు. పంటల భీమ పథకం కూడా జూలై 15తో వేరుశనగ పత్తి పంటలకు బీమా ముగివ్వడంతో రైతులకు దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వ్యవసాయ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేరు. మిగిలిన పంటలకు జూలై 31 వరకు గడువు ఇచ్చిన అది సరిపోదు. కాబట్టి రైతులు వేస్తున్న పంటలన్నీటికి పంటల భీమ గడువు ఆగస్టు 15 వరకు పొడిగించాలి. టమోటా పంటలకు కూడా ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరుచున్నాము. బ్యాంకులందు అప్పులు తీసుకున్న రైతులకు అప్పులు పొందని రైతులకు బ్యాంకులే ప్రీమియం చెల్లించాలి ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ సిపిఐ మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు చట్టపరమైన న్యాయం చేస్తాం

**: అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 130 వినతులు సంబంధిత అధికారులకు దర్యాప్తు ఆదేశాలు**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**
ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా తెలిపారు. కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి మొత్తం 130 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులకు తగిన చర్యల కోసం పంపించారు.

**అందిన ఫిర్యాదుల్లో ముఖ్యమైనవి:**గాయత్రి ఎస్టేట్‌కు చెందిన ఓ మెడికల్ షాప్ యజమాని తమ మెడికల్ ఏజెన్సీ నుంచి మందులు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించడం లేదని కొత్తపేటకు చెందిన రాజు ఫిర్యాదు చేశారు.మాధవీనగర్‌కు చెందిన తన అల్లుడు రాజేష్ కుమార్ రెడ్డి కోర్టు విచారణలో ఉన్న ముగ్గురు సాక్షులను బెదిరిస్తున్నాడని, వారికి రక్షణ కల్పించాలని వెంకటరమణ కాలనీకి చెందిన ఓ మహిళ విజ్ఞప్తి చేశారు.దేవనకొండ మండలం నల్లచెల్లిమల గ్రామానికి చెందిన ప్రమీల తనపై పొలంలో దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.నాగప్ప వీధికి చెందిన ఈశ్వరమ్మ తన కుమారుడు, కోడలు తనను నిర్లక్ష్యం చేస్తూ అన్నం కూడా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సి.బెలగల్ మండలం ముడుమాల గ్రామానికి చెందిన జయమ్మ తన ఇంట్లో ఉన్న ఏడు సంచుల వరి బియ్యాన్ని కొందరు ఎత్తుకెళ్లారని, దీంతో కుటుంబం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని న్యాయం చేయాలని కోరారు.
ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించే దిశగా పోలీసు శాఖ కట్టుబడి ఉందని అడిషనల్ ఎస్పీ పేర్కొన్నారు.

# పాల కోలను గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మహేశ్వర్ రెడ్డి మృతి వైసీపీ పార్టీకి తీరని లోటు : పాణ్యం మాజీ ఎమ్మెల్యే





**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 20(రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామానికి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో కన్నుమూయడం తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఈ విషాద వార్త తెలుసుకున్న వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గారు వెంటనే కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చేరుకుని మహేశ్వర రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పు పలికారు.ఈ కార్యక్రమంలో పాలకొలను గ్రామ నాయకులు కర్నూలు జిల్లా వైయస్సార్ సీపి యాక్టివిటీ సెక్రటరీ రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ విద్యార్థిని శివ మల్లికకు 'షైనింగ్ స్టార్' అవార్డు

## ప్రతిభకు గుర్తింపుగా రూ.20 వేల నగదు ప్రోత్సాహకం -- డీఈవో చేతుల మీదుగా సత్కారం






**దేవనకొండ, జూలై 20( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలానికి చెందిన ప్రతిభావంతురాలు శివ మల్లిక మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విద్యారంగంలో ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు ప్రతిష్ఠాత్మకమైన 'షైనింగ్ స్టార్ అవార్డు' లభించింది.దేవనకొండకు చెందిన శాంతిరెడ్డి, లక్ష్మి దంపతుల కుమార్తె అయిన శివ మల్లిక చిన్ననాటి నుంచే చదువులో విశేష ప్రతిభ కనబరుస్తూ ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది. ఆమె కృషి, పట్టుదల, క్రమశిక్షణకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకోవడం విశేషం.కర్నూలులో ఘనంగా నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) సుధాకర్ చేతుల మీదుగా శివ మల్లికకు లి'షైనింగ్ స్టార్ అవార్డు'లితో పాటు రూ.20,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డీఈవో సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని, శివ మల్లిక వంటి ప్రతిభావంతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు.అవార్డు అందుకున్న శివ మల్లిక తన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించి దేవనకొండకు మంచి పేరు తీసుకురావాలని సంకల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శాంతిరెడ్డి, లక్ష్మి దంపతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కుమార్తె సాధించిన విజయంపై గర్వంగా ఉందన్నారు. ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.శివ మల్లిక సాధించిన ఈ అరుదైన విజయంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.దేవనకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారని, శివ మల్లిక సాధించిన ఈ గౌరవం ఇతర విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.విద్యలో కృషి, అంకితభావం ఉంటే విజయాలు తప్పక సాధ్యమవుతాయని శివ మల్లిక మరోసారి నిరూపించింది. ఆమెకు లభించిన 'షైనింగ్ స్టార్ అవార్డు' దేవనకొండ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# శకునాల గ్రామ రైతులు గుంతం శ్రీశ్రీశ్రీమల్లికార్జున స్వామి కి నీళ్ళు పోసిన భక్తులు

## గుంతం మల్లికార్జున స్వామి కి లింగ వర్షం కోసం మునిగిపోయేటట్టు నీళ్లు పోసిన భక్తులు



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 20(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో కొండలపై నిలిచిన శ్రీశ్రీగుంతెం మల్లికార్జున స్వామి వారికి శివలింగం మునిగే వరకు బిందెలతో కోనేటిలో నుంచి భక్తులు నీళ్ల ఎత్తుకొని శివలింగానికి, ఆ గుంతెంమల్లికార్జున స్వామి కి భక్తులు నీళ్ల పోయడం జరిగింది, గుంతం మల్లికార్జున స్వామి వారి స్థానంలో భక్తులు భజనలతో స్వామివారిని వర్షం కురవాలని భక్తిశ్రద్ధలతో భజన భక్తి పాటలతో వేడుకున్నారు, గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వామివారికి వచ్చి దేవునికి మొక్కుకోవడం జరిగింది, ఇక్కడ వచ్చిన ప్రతి ఒక్క భక్తునికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారికి బిందెలతో కోనేటి నుంచి నీళ్లు నింపుకొని స్వామివారికి పోయడం జరిగింది, వర్షం ఎప్పుడైనా కుర్చకుంటే ఈ గుంతం మల్లికార్జున స్వామి కి ప్రత్యేకంగా వచ్చి శివలింగం మునిగేవరకు నీళ్లు పోయడం చాలా ఏళ్ల నుంచి ఈ సాంప్రదాయం వస్తుంది, ఈ సంవత్సరం కూడా భక్తులు అదే విధంగా వచ్చి స్వామివారికి భక్తిశ్రద్ధలతో నీళ్లు పోయడం జరిగింది శ్రీ శ్రీ గుంతెం మల్లికార్జున స్వామి గ్రామ పెద్దలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ దేవునికి వర్షపురవాలని ఆ దేవుని మనసు పూర్తిగా వేడుకున్నారు, శకునాల గ్రామ పెద్దలు ప్రజలు ఒకే కుటుంబం సభ్యులుగా గుంతం మల్లికార్జున స్వామిని వేడుకున్న శకునాల గ్రామం పెద్దలు భక్తులు ప్రతి ఒక్కరు వర్షం పడాలని ఆ దేవుని వేడుకున్నారు

# తుంగభద్ర నది కాలుష్య నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం

**: కమిషనర్ చల్లా ఓబులేసు**

**చెత్తను మున్సిపల్ సిబ్బందికే అప్పగించాలని సూచన**

**నదీ తీరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**
నదులు జీవనాధారమని, తాగునీరు, వ్యవసాయం, పర్యావరణ సమతుల్యతకు అవి ఎంతో కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. నదుల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి తదితర వ్యర్థాలను వేయకుండా నదుల కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఎస్. నాగప్ప స్ట్రీట్, సాయిబాబా నగర్, శంకర మఠం, నవాబ్ బంగ్లా, ఖండేరి, పూల బజార్, పప్పుల బజార్, గడియారం ఆసుపత్రి, వెంకటరమణ కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. అనంతరం నవాబ్ బంగ్లా సమీపంలోని తుంగభద్ర నదీ తీరాన్ని సందర్శించి అక్కడి అపరిశుభ్ర పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నదీ తీరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే నగరపాలక సంస్థ హెల్ప్‌లైన్ నంబర్ 7422992299కు కాల్ చేయడం ద్వారా, వాట్సాప్ సందేశం పంపడం ద్వారా లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు.ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో, ముఖ్యంగా నదీ తీరాల్లో పారవేయకుండా సహకరించాలని, పరిశుభ్రమైన నగరం, కాలుష్య రహిత నదుల కోసం అందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రమణమూర్తి, డి.ఈ.ఈ. పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకేష్, ముర్తుజావలి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలలుగా జీతాలు లేవు..

## ఎంపీఈవోల ఆవేదన -డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు హెచ్చరిక







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**
వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు (ఎంపీఈవోలు) తమ సమస్యల పరిష్కారం కోసం కర్నూలు సబ్‌డివిజన్ పరిధిలోని సహాయ వ్యవసాయ సంచాలకులకు, జిల్లా వ్యవసాయ కార్యాలయ పరిపాలన అధికారికి వినతిపత్రం సమర్పించారు.
గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎంపీఈవోలు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ, ఇంటి అద్దెలు, పిల్లల విద్య, నిత్యావసర ఖర్చులను భరించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న తమకు నెలల తరబడి జీతాలు అందకపోవడం తీవ్ర అన్యాయమని వారు అన్నారు.
వ్యవసాయ శాఖలో దాదాపు పన్నెండేళ్లుగా సేవలందిస్తున్న ఎంపీఈవోలు ప్రస్తుతం నెలకు రూ.12 వేల వేతనం, రూ.3 వేల ప్రోత్సాహకం మాత్రమే పొందుతున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు ఈ వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని పేర్కొన్నారు.

**ఎంపీఈవోల ప్రధాన డిమాండ్లు**

ఐదు నెలల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి.
నెలకు కనీసం రూ.35 వేల వేతనం చెల్లించాలి.
ఉద్యోగ భద్రత కల్పించాలి.
పోస్టులను శాంక్షన్డ్ పోస్టులుగా మార్చాలి.
ఈహెచ్ఎస్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించాలి.
ప్రమాద బీమా, ఇతర ఉద్యోగ ప్రయోజనాలు కల్పించాలి.
మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయాలి.

గ్రామస్థాయిలో రైతులతో నిత్యం మమేకమై ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సంబంధిత సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సంఘం నాయకులు విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి వినతులు అందించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి పెన్‌డౌన్ కార్యక్రమానికి, జూలై 26 నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు ఏపీ మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బసవరాజు పిలుపునిచ్చినట్లు జిల్లా నాయకులు తెలిపారు.
ప్రభుత్వం తమ డిమాండ్లపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని ఎంపీఈవో సంఘం జిల్లా నాయకులు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, రంగన్న, ప్రదీప్ రెడ్డి, సుజాత, ఎంజెల్, నాగేష్, రఫీతో పాటు జిల్లా నాయకులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

# "ఇవే మి రాసలీలలు" స్వామీ

## ఏఐఎస్ఎఫ్ కుళ్ళాయి స్వామి నమ్మించి నయవంచన

### మరొకరికి తాళికట్టి మోసంచేశాడనీ మహిళ ఆవేదన -జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేసిన ఓ మహిళ

**అనంతపురం క్రైమ్, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్ళాయి స్వామి రాసలీలలు వెలుగులోకి వచ్చాయి. ఈ సంఘటనతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విద్యార్థి సంఘాల్లో ప్రకంపనలు రేకెత్తించాయి. విద్యార్థి సంఘాల పేరుతో నాయకులు మహిళలను మానసికంగా శారీరకంగా నయవంచనకు గురిచేస్తూ.. అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఓ మహిళ కన్నీటి పర్యవంతం అయ్యింది. తాను ఏఐఎస్ఎఫ్ కుళ్ళాయి స్వామితో గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నానని పేర్కొంది. ఏఐఎస్ఎఫ్ కుళ్ళాయి స్వామి తనను పెళ్లి చేసుకున్న సంఘటనను ఆమె మీడియా ముందుంచింది. తనకుజీవితాంతం తోడుగా ఉంటానని నమ్మబలికి పసుపు తాడు సాక్షిగా తనను పెళ్లి చేసుకున్నాడని ఆ మహిళ చెప్పింది. పెళ్లికి ముందు తనను ప్రేమించానని వెంటపడ్డ ఆ వ్యక్తి తో రిలేషన్ షిప్ లో ఉన్నది వాస్తవమని, ఆ తరువాత తనను పెళ్లి చేసుకుని మోసం చేశాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమె అతనితో సన్నిహితంగా ఉన్న ఫోటోలను వీడియోలను సెల్ ఫోన్లో మాట్లాడిన సంభాషణల వివరాలను జిరాక్స్ ప్రింట్ కాపీలను తీసి మీడియా ముందు ఉంచింది. సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ జగదీష్ ను కలిసి ఆమె ఏఐఎస్ఎఫ్ కుళ్ళాయి స్వామి పై ఫిర్యాదు చేసింది.




**తనను పూర్తిగా దూరం పెట్టి మరొక మహిళను వివాహం**

ఈ సందర్భంగా బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కుళ్లాయి స్వామితో పరిచయం ఏర్పడిందని, ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారిందని తెలిపింది. తనను నిజంగా ప్రేమిస్తున్నానని, జీవితాంతం తోడుగా ఉంటానని, తప్పకుండా పెళ్లి చేసుకుంటానని పలుమార్లు నమ్మించాడని తెలిపింది. ఆ నమ్మకంతో తనతో సన్నిహిత సంబంధం కొనసాగించాడని, ఒక సందర్భంలో పసుపు తాడు కట్టి తనను పెళ్లి చేసుకున్నట్లు ఆమె పేర్కొంది. అనంతరం పెళ్లి ప్రస్తావనను తీసుకురాగా వివిధ కారణాలు చెబుతూ తప్పించుకుంటూ వచ్చాడని, చివరకు తనను పూర్తిగా దూరం పెట్టి మరొక మహిళను వివాహం చేసుకున్నాడని కన్నీటి పర్యంతమైంది.

**పార్టీ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు తీసుకోలేదు**

తన వద్ద ఉన్న ఫోటోలు, వీడియోలు, ఫోన్ సంభాషణల వివరాలు, ఇతర ఆధారాలను మీడియా ముందు ఉంచారు. అనంతరం జిల్లా ఎస్పీకి కూడా ఆధారాలు ఇచ్చినట్లు బాధితురాలు తెలిపింది. ప్రేమ పేరుతో తనను మోసం చేసి శారీరకంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని తెలిపింది. ఈ విషయాన్ని ఇప్పటికే సంబంధిత పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నెల రోజులుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె వాపోయింది. దీంతో చివరిగా జిల్లా పోలీసు అధికారిని ఆశ్రయించినట్లు పేర్కొంది. తన






ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ను ఆమె కోరారు.

# దిశ ఒన్ స్టాప్ కేంద్రం, శక్తి సదన్ ఆకస్మిక తనిఖీ

## బాధితులకు త్వరితగతిన సేవలు, న్యాయ సహాయం అందించాలని అధికారులకు ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణం (శక్తి సదన్)లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కేంద్రాలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన ఆమె, వన్ స్టాప్ సెంటర్లో చేరే బాధితుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, సంబంధిత అధికారుల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే బాధిత మహిళలకు విక్టిమ్ కాంపెన్సేషన్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





అనంతరం శక్తి సదన్లో ఉన్న నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న భోజనం, వసతి సదుపాయాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్1987 ప్రకారం అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నంబర్ 15100కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. బాధిత మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శభాష్ అనూరాధ...

## రాష్ట్ర ప్రథమ గోల్డ్ మెడల్ కు ఘన సన్మానం -మంత్రి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకం

**అనంతపురం జేఎన్టీయూ, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని డాల్ అనురాధ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలలో రాష్ట్ర ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆమెపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా పరీక్షల్లో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించిన అనురాధను సోమవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు.

**పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమే**

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆమెకు గోల్డ్ మెడల్తో పాటు సైనింగ్ అవార్డు సర్టిఫికెట్ను అందజేసి అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ చేతుల మీదుగా రూ.20 వేల నగదు ప్రోత్సాహక చెక్కును విద్యార్థినికి అందజేశారు. అనురాధ



సాధించిన విజయాన్ని కొనియాడిన మంత్రి, పేదరికం ప్రతిభకు ఎప్పుడూ అడ్డంకులు కావని, పట్టుదల ఉంటే ఎవరికైనా ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమేనని పేర్కొన్నారు. అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతిభావంతులను తీర్చిదిద్దుతున్నాయని మంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి అనంతపురం జిల్లాకు, గురుకుల విద్యాసంస్థలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన అనురాధ భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు, గురుకుల విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాల్ అనురాధను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఆమె సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**శ్రీ సత్య సాయి సంక్షేమం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. జగత్లో అత్యంత శక్తివంతమైనది విద్య ఒక్కటేనని పేర్కొంటూ విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పుట్టపర్తిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి మండలం జగరాజుపల్లి వద్ద మహి శ్రీనివాస గార్డెన్ లో సోమవారం నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ - 2026" కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కిష్టప్పతో కలిసి




పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 237 మంది షైనింగ్ స్టార్స్ విద్యార్థులకు మొత్తం రూ.47 లక్షల 40 వేల నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు, అవార్డులను మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,విద్యాశాఖ అధికారుల చేత ఘనంగా అందజేసి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభావంతులైన విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందన్నారు. ఈ అవార్డులు విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

## అధికార వేధింపులు భరించలేక
# వైసీపీ నేత ఆత్మహత్యాయత్నం
### ఆసుపత్రికి తరలింపు.. పరిస్థితి విషమం

**అనంతపురం రూరల్, జూలై 20,( రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు గ్రామంలో సోమవారం ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా అధికార పార్టీ నాయకులు దొంగ ఓట్లను ఎక్కిస్తుండడంతో టిడిపి వ్యక్తి సూర్యని అడ్డుకోవడంతో తనపై అక్రమంగా దొంగతనం కేసు పెట్టారని , తన కుటుంబ పరువు మొత్తం పోయిందంటూ ఓ సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన చావుకు సూరినే కారణం అంటూ విషద్రావకం తాగారు. వీటిని గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వత్యం కోసం అనంతపురం నగరంలోని సవేరా ఆసుపత్రికి అంత్య నరేంద్రను తరలించారు.



**దొంగతనం కేసు నమోదు చేసి వేధింపులకు గురిచేశారు**

స్థానికుల కథనం ప్రకారం జగనన్న కాలనీలో బోర్ను కాంట్రాక్టర్ సూచనల మేరకు మరమ్మతులు చేయించి తిరిగి యథాస్థానంలో అమర్చినట్లు అంకే నరేంద్ర చెబుతున్నారు. అయితే, ఇదే విషయాన్ని దొంగతనంగా చిత్రీకరిస్తూ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గొనుగుంట్ల సూరి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని స్థానికులు పేర్కొన్నారు.అందులో భాగంగానే కాంట్రాక్టర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు లేకపోయినా తనపై దొంగతనం కేసు నమోదు చేసి, గత వారం రోజులుగా వేధింపులకు గురిచేశారని నరేంద్ర కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి .. కాంట్రాక్టర్ ఆదేశాల మేరకే బోర్ మరమ్మతులు జరిగాయని వివరించినప్పటికీ, పోలీసులు కేసు నమోదు చేసి మీడియాకు వెల్లడించారని వైసిపి వర్గాలు పేర్కొన్నాయి. దీంతో తీవ్ర అవమానానికి గురై, మానసికంగా కుంగిపోయిన అంకే నరేంద్ర ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మెరుగైన వైద్యం కోసం వెంటనే ఆయనను స్థానికులు అనంతపురంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బ్రెయిన్ శస్త్రచికిత్స పొందుతున్న పాటిల్ సురేష్ను పరామర్శించిన జనసేన నేత వాసగిరి మణికంఠ

**అనంతపురం/ గుంతకల్, జూలై 20: రిపబ్లిక్ న్యూస్** జనసేన పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు, మాముడూరు సింగిల్ విండో చైర్మన్ పాటిల్ సురేష్ అనారోగ్యంతో హైదరాబాద్లో చికిత్స పొందుతుండగా గుంతకల్లు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ సోమవారం పరామర్శించారు.బ్రెయిన్ సంబంధిత అనారోగ్యంతో హైదరాబాద్లోని సిటీ న్యూరో సెంటర్లో శస్త్రచికిత్స అనంతరం చికిత్స



పొందుతున్న సురేష్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. జనసేన పార్టీతో పాటు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ జనసేన అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమస్యల పరిష్కారానికి బీజేపీ వినతి

**అనంతపురం/గుత్తి, జూలై 20:(రిపబ్లిక్ న్యూస్)** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేశారు.పట్టణ ఉపాధ్యక్షుడు వి. మాణిక్యం ఆచారి అధ్యక్షతన జరిగిన



కార్యక్రమంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, పనిచేయని వీధిలైట్లను బాగుచేయడం, స్పాట్ డెలివరీ ట్యాంకుల సమస్యలను పరిష్కరించడం, తాగునీటి పైప్లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతులు చేయాలని కమిషనర్ను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాలమూరి బాబయ్య రాయల్, పట్టణ ప్రధాన కార్యదర్శి చామంతుల ప్రేమ్కుమార్, రాష్ట్ర బీజేకేఎం నాయకుడు తెగదొడ్డి తిమ్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డీబీ రంగరాజు, జిల్లా కార్యదర్శులు బల్క నారాయణరెడ్డి, కవితా శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేపల్లి లక్ష్మయ్య, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వై. జానకిరామ్, బీజేవైఎం అధ్యక్షుడు వసంత్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కందుల హేమలత, సీనియర్ నాయకులు బి. వరప్రసాద్, శ్రీనివాసులు యాదవ్, పవన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేషంట్లకు సేవలందించడంలోనే అపారమైన సంతృప్తి

### సీ.జీ.హెచ్.ఎస్ ఫార్మాసిస్ట్ లక్ష్మీ కౌసల్య



**గుంటూరు, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):** డాక్టర్ అఫ్ ఫార్మసీ డిగ్రీ ద్వారా, మెడికల్ ప్రొఫెషనల్ గా పేషంట్లకు ఆరోగ్య సంరక్షణ సలహాలు ఇవ్వడం, ఔషధాలపై పూర్తి అవగాహన, భరోసా ఇవ్వడం, మందుల మోతాదులు, దుష్ప్రభావాలు, ఉపయోగించే పద్ధతి, నిల్వ విధానాలను ప్రతి రోగి కి వెల్లడించడం లోనే అసలైన అనుభూతి, సంతృప్తి లభిస్తుందని సీ.జీ.హెచ్.ఎస్ ఫార్మాసిస్ట్ జీ. లక్ష్మీ కౌసల్య పేర్కొన్నారు. గుంటూరు నగరంపాలెంలోని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి (సీ.జీ.హెచ్.ఎస్) విజయవాడ నుండి బదిలీ పై వచ్చిన లక్ష్మీ కౌసల్య సోమవారం నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుంటూరు సీ.జీ.హెచ్.ఎస్ పరిధి లోని ఐదు జిల్లాల ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు బ్రాండెడ్ కంపెనీలకు చెందిన నాణ్యమైన ఉత్పత్తులను సిఫార్స్ చేసి, అందించడమే తన లక్ష్యమన్నారు. ఇక్కడి డాక్టర్ల సలహాలు, సూచనలతో రోగులకు విలువైన సేవలు అందిస్తానని వెల్లడించారు. సీ.జీ.హెచ్.ఎస్ లోకల్ ఎడ్వైజరీ కమిటీ మెంబర్లు గుమ్మడి సీతారామయ్యచౌదరి, కట్టా వెంకటేశ్వర్లులు, నూతన ఫార్మాసిస్ట్ లక్ష్మీ కౌసల్య కు పుష్పగుచ్చం అందించి మాట్లాడుతూ.. అత్యంత నైపుణ్యం, విశ్వసనీయత కలిగిన ఔషధ నిపుణులుగా రాణించాలని కోరారు. మందుల భద్రత, స్టాక్ నిర్వహణతో పాటు రోగులకు మందులను సరిగ్గా అందించాలని సూచించారు. తొలుత లక్ష్మీ కౌసల్య చీఫ్ మెడికల్ ఆఫీసర్లు కొండా నాగార్జున, దాసరి రమేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమ సుందరి, వైద్య సిబ్బంది సునీల్, పేరేశ్వరరావు, రామారావు తదితరులు లక్ష్మీ కౌసల్య కు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
మంగళవారం 21 జులై 2026

## మర్యాదపూర్వకంగా కలిసిన ఆలూరు నియోజకవర్గ జనసేన నాయకులు లాయర్ ప్రవీణ్ కుమార్,కే. చిరంజీవి, చత్రపతి,




**చిప్పగిరి, జూలై, 20,( రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ లోని తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం నందు సోమవారం జనసేన పార్టీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ద పూడి విజయ్ కుమార్, మరియు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశామని చిప్పగిరి మండల జనసేన కన్వీనర్ కే.చిరంజీవి విలేకరుల సమావేశంలో తెలిపారు, ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, సత్యనారాయణ, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ రామారావు

### మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన



**అనంతపురం/గుత్తి, జూలై 20 :( రిపబ్లిక్ న్యూస్)**
చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గుత్తి సీఐ రామారావు సూచించారు. గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రామారావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింక్‌లు, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రాధాన్యం ఇస్తోందని, మహిళలు, బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు.ప్రజల సహకారంతోనే గ్రామాల్లో శాంతిభద్రతలను మరింత మెరుగుపరచగలమని సీఐ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు.

## గురుకుల పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

### గిరిజన విద్యార్థులకు అండగా శివకుమార్ నాయక్




**అనంతపురం/గుత్తి సంక్షేమం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం (జివిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శివకుమార్ నాయక్ స్పందించారు. తన సొంత ఖర్చుతో ఫ్యాన్లను వితరణ చేసి గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. గుత్తి సమీపంలోని గొల్లలదొడ్డి సేవాఘడ్ గిరిజన గురుకుల రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఫ్యాన్ల కొరతను గుర్తించిన ఆయన విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు సాయంగా పాఠశాలకు ఫ్యాన్ లను వితరణ చేసి మానవత్వం చాటుకున్నారు.అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఫ్యాన్లను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి తన వంతు సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని, భవిష్యత్తులోనూ విద్యార్థులకు అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు.కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది అనిల్, లోకేష్, జీపీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్, జీవీఎస్ఎస్ నాయకులు నారాయణస్వామి నాయక్, రాజేష్ నాయక్, ప్రసాద్ నాయక్, బాబు నాయక్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీవీ చొరవతో ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధికి శ్రీకారం



**ఎమ్మిగనూరు, జూలై 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా. బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మున్సిపల్ సిబ్బంది, స్థానిక టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు నాయకంటి అంబేద్కర్, కదిరికోట షాలేం రాజు, అలవాల ప్రసాద్, ఫ్రాన్సిస్, హమాలీ ఫ్రాన్సిస్, ప్రభుదాస్, అన్నయ్య తదితరులు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేసీబీ సహాయంతో స్మశాన వాటికలో పెరిగిన ముళ్లకంపలు, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే డా. బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్మశాన వాటికలో కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎస్సీ స్మశాన వాటికను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టిందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## మంత్రి ని కలిసిన ఏసీఎస్ఎల్ చైర్మన్ బోయపాటి



**అనంతపురం సంక్షేమం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ (ఏసీఎస్ఎల్) కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన బోయపాటి శ్రీనివాసులు సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను అనంతపురంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తనకు చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించే అవకాశాన్ని కల్పించినందుకు మంత్రి పయ్యావుల కేశవ్‌కు బోయపాటి శ్రీనివాసులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.బోయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పూర్తి నిబద్ధతతో పనిచేస్తానన్నారు. సహకార రంగం అభివృద్ధితో పాటు రైతులకు మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సహకార రంగం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర2047 లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరం

### జీ.వి.ఏ, జీ.డి.డి.పీ, తలసరి ఆదాయం పెంపుపై -ప్రత్యేక దృష్టి జిల్లా అధికారులకు కలెక్టర్ డా. ఏ. సిరి దిశానిర్దేశం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**
స్వర్ణాంధ్ర2047 విజన్‌లో భాగంగా జిల్లాకు నిర్దేశించిన ఆర్థికాభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. స్థానిక ఉద్యాన భవనంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర ఏ 2047' ఆర్థికాభివృద్ధి (జీడీడీపీ) సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి గ్రాస్ వాల్యూ యాడెడ్ (జీ.వి.ఏ), గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జీ.డి.డి.పీ), తలసరి ఆదాయం వంటి ఆర్థిక సూచీలపై ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఈ సూచీలు కీలకమని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణ, ఉత్పాదకత పెంపుపై దృష్టి సారిస్తేనే ప్రజల ఆదాయం పెరుగుతుందన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) కార్యక్రమాన్ని రైతులకు విస్తృతంగా వివరించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 92 వేల ఎకరాల్లో అమలవుతున్న ఈ కార్యక్రమాన్ని 2 లక్షల ఎకరాలకు విస్తరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సహజ వ్యవసాయం, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లోనూ రైతులకు కనీస దిగుబడి అందించే మార్గాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

వ్యవసాయంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా కూడా జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మంత్రాలయాన్ని కేంద్రంగా చేసుకుని పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, కొత్త హోటళ్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. విమానాశ్రయంలో కార్గో సేవలు, నైట్ ల్యాండింగ్ సదుపాయాలు అందుబాటులోకి వస్తే ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని పేర్కొన్నారు.

ఖనిజ రంగంలో నిలిచిపోయిన మైనింగ్ రీచ్‌లను తిరిగి ఉత్పత్తిలోకి తీసుకురావాలని, పెండింగ్ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలోని ప్రత్యేక వనరులను గుర్తించి వాటి ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

జిల్లాలో ఇప్పటికే 40 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయని, వాటి ద్వారా సుమారు రూ.90 వేల కోట్ల పెట్టుబడులు రానుండటంతో పాటు 35 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని కలెక్టర్ వెల్లడించారు. రిలయన్స్, జై రాజ్ ఇస్పాత్ తదితర సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు.

అనంతరం బిట్స్ పిలానీ ఆర్థిక నిపుణుడు డా. సుబ్రహ్మణ్యం, పెహ్లే ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్, హవీలా రెడ్డి జీ.వి.ఏ, జీ.ఎస్.డీ.పీ, జీ.డి.డి.పీ, తలసరి ఆదాయం వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. శిక్షణలో వివరించిన అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

# మత, కుల విభేదాలు సృష్టించే పాఠ్యాంశాలను పాఠ్యపుస్తకాల నుండి తొలగించాలి -యూ.ఎస్.ఎఫ్.ఐ

### శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠ్యాంశాలను బోధించాలి -విద్యార్థి దశ నుండే రాజ్యాంగాన్ని బోధించాలి

### -యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్




**నంద్యాల, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో (యుఎస్ఎఫ్ఐ) ఈరోజు రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను నంద్యాల పట్టణంలోని ఓంకార్ భవన్ నందు ప్రారంభించుకోవడం జరిగింది. తరగతిలో ప్రారంభానికి ముందుగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జెండాను ఏఐకెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మార్రెడ్డి వెంకట్ రెడ్డి గారు ఆవిష్కరించారు అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ఎంసిపిఐ (యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం గారు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 46 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ క్లాసులో రెండు రోజులపాటు కొనసాగుతాయి. ఈ క్లాసుల్లో అంతర్జాతీయ జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు అలాగే విద్యార్థి ఉద్యమాల చరిత్ర, భారతదేశ చరిత్ర శాస్త్రీయ విద్య విధానం అలాగే మూఢనమ్మకాల మీద అపోహలను అలాగే విద్యార్థి నాయకుడిగా ఎదగడానికి కావలసినటువంటి పెంపొందించుకోవాల్సినటువంటి అలవాట్లు అలాగే తదితర అంశాల మీద ఈ క్లాసుల్లో బోధించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వైజ్ఞానిక ఆలోచన అనే అంశం మీద మాడిశెట్టి అరుణ్ కుమార్ గారు క్లాసును బోధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సింది పోయి ప్రభుత్వాలు మత, కుల విభేదాలు సృష్టించే విధంగా పాఠ్యాంశాలను చేర్చుతూ ఈ దేశాన్ని, దేశ పౌరులు అయినటువంటి విద్యార్థులను మూఢనమ్మకాల్లో ముంచేస్తున్నారు, తద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం కనుమరుగు అవ్వడమే కాకుండా వారు స్వతహాగా ఆలోచించే శక్తిని కోల్పోతున్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ల అవుతున్న, ప్రపంచం టెక్నాలజీలో ఎంతో ముందుకెళ్ళినా కూడా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఎంతో అత్యాదునిక సాంకేతికతను పొందిపుచ్చుకున్న కూడా భారతదేశంలో మాత్రం రోజురోజుకు అజ్ఞానం అడుగడుగునా పెరుగుతూ, విజ్ఞానం అనేటువంటి ఆలోచన మరుగున పడిపోతుంది. కాబట్టి దేశంలోని మేధావులు, నాయకులు, విజ్ఞానవంతులు, ప్రతి ఒక్కరు శాస్త్రీయ ఆలోచన విద్యా విధానాన్ని పాఠ్యాంశాలలో విద్యార్థులకు బోధించేంతవరకు కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మాదం తిరుపతి జాతీయ ఉపాధ్యక్షులు తాటికొండ రవి రాష్ట్ర కార్యదర్శి సందెపోగు ఉదయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, అభి,మధు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర విభాగంలోనే పరీక్షించాం

### --ఉరుకుందమ్మ మృతిపై రేఖ నర్సింగ్ హోమ్ వివరణ

### .. పరిస్థితి విషమించడంతో ఆదోనికి తరలించాం -" డాక్టర్ రేఖ సింధూరి



**ఎమ్మిగనూరు, జూలై 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన గడిగే ఉరుకుందమ్మ మృతి ఘటనలో తమ నర్సింగ్ హోమ్ ఎలాంటి నిర్లక్ష్యం చేయలేదని, మృతురాలికి చికిత్స అందించలేదని రేఖా నర్సింగ్ హోమ్ వైద్యురాలు డాక్టర్ రేఖ సింధూరి స్పష్టం చేశారు.సోమవారం నర్సింగ్ హోమ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఉరుకుందమ్మ గర్భం దాల్చిన ప్రారంభం నుంచే తమ వద్ద వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు. గర్భధారణ ఐదో నెలలో మధుమేహం రావడంతో డాక్టర్ మనోజ్ వద్ద చికిత్స చేయించారని, ఇటీవల రక్తపోటు సమస్యతో తమ నర్సింగ్ హోమ్‌కు వచ్చారని చెప్పారు.ఆ సమయంలో మరో అత్యవసర కేసు ఉండటంతో రెండు నిమిషాల ఆలస్యం జరిగిందని, అయితే కావాలనే నిర్లక్ష్యం చేయలేదని పేర్కొన్నారు. అంతలోనే తమ నర్సింగ్ హోమ్‌లో ఉన్న సీనియర్ అనస్తీషియా వైద్యుడు ఆమెను పరీక్షించి రక్తపోటు అధికంగా ఉండటంతో గుండె, ఊపిరితిత్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నెబ్యులైజేషన్ మాత్రమే చేశామని, పూర్తి చికిత్స ప్రారంభించలేదని వివరించారు.తర్వాత పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మానవతా దృక్పథంతో వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం కోసం ఆదోనికి తరలించామని తెలిపారు. అత్యవసర విభాగంలో రోగిని పరీక్షించి పరిస్థితిని అంచనా వేసి రిఫర్ చేయడం మాత్రమే జరిగిందని, అంతకుమించి తమ ఆస్పత్రిలో చికిత్స అందించలేదని చెప్పారు.వైద్యపరమైన అంశాలను పూర్తిగా అర్థం చేసుకోలేని పరిస్థితిలో బాధిత కుటుంబ సభ్యులు తమపై ఆరోపణలు చేయడం బాధాకరమని, ఈ ఘటనలో నర్సింగ్ హోమ్‌పై నిర్లక్ష్య ఆరోపణలు చేయడం సరికాదని డాక్టర్ రేఖ సింధూరి పేర్కొన్నారు

# అర్ధరాత్రి కలప అక్రమ రవాణా..

### కాపుకాసి పట్టుకున్న ఆటవీ అధికారులు -డ్రైవర్ తో మరో ఇద్దరిపై కేసు నమోదు, వాహనం సీజ్



**బండి ఆత్మకూరు, జూలై 20,( రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి అర్ధరాత్రి వేళలో అక్రమంగా కలప తరలిస్తున్న బొలెరో వాహనాన్ని అటవీ అధికారులు అదుపులోకి తీసుకొని అటవీ కార్యాలయానికి తరలించారు. బండి ఆత్మకూరు అటవీ అధికారి నాసిర్ ఝా తెలిపిన వివరాల ప్రకారం అటవీ సమీప గ్రామమైన నారాయణపురం నుంచి సోమవారం తెల్లవారుజామున బొలెరో వాహనంలో కలప అక్రమంగా తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు మొబైల్ టీం అటవీ అధికారులు గస్తి ముమ్మరం చేసి వాహనాన్ని వెంబడించి గడివేముల మండలం పెసరవాయి గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో మొబైల్ పార్టీ సిబ్బంది అయినటువంటి సెక్షన్ ఆఫీసర్ నాగేంద్రయ్య, స్థానిక సెక్షన్ ఆఫీసర్లు కాశీం నాయక్ ,నాగరాజు, రాజేష్ బిట్ ఆఫీసర్, ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు. అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనంలో సుమారు రూ లక్ష రూపాయలు విలువగల నానాజాతి కలప ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీంతో వాహనా డ్రైవర్ నంద్యాల మండలం పెద్ద కొట్టాలకు చెందిన వీర శేఖర్ రెడ్డిని అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. డ్రైవర్ వీరారెడ్డి వివరాల ప్రకారం దామగట్ల స్వామి దాసు నారాయణపురం నాగరత్నం రైతు నగరం అనే ఇద్దరు వ్యక్తులు తన వాహనాన్ని కర్నూలు పట్టణం వరకు రూ 25వేలకు బాడుగకు మాట్లాడుకున్నారన్నారు. అయితే బొలెరో వాహనానికి ఏస్కార్ట్ గా ప్రవీణ్, కళ్యాణ్ బుల్లెట్ బండి పై వెళ్లడం జరిగిందన్నారు. అయితే వారు అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయినట్లు ఆయన వెల్లడించారు. వారికోసం గాలిస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రిజర్వ్ ఫారెస్ట్ లోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశించి అక్రమంగా కలప తరలించడం, చెట్లను నరికి వేయడం, పుణ్యప్రాణులకు హాని కలిగించడం వంటి చేష్టలకు పాల్పడితే అటవీ చట్టాల ప్రకారం కఠిన శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తున్నట్లు ప్రజలకు సమాచారం అందితే వెంటనే అటవీ అధికారులకు తెలియపరచాలని ఆయన విన్నవించారు.

# వర్షం కోసం.. సహస్ర ఘట్టాభిషేకం

**భోజనం గ్రామంలో పండగల నిర్వహించిన గ్రామస్తులు -పవిత్రనది జలాలతో మూల విరాట్ లకు జలాభిషేకం**







**బండి ఆత్మకూరు, జూలై 20,( రిపబ్లిక్ న్యూస్):-** వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం బండి ఆత్మకూరు మండలం, భోజనం గ్రామంలో ప్రజలు సహస్ర ఘట్టాభిషేకం కార్యక్రమాన్ని పండగల నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆలయ ప్రధాన అర్చకులు వెల్లాలా యజ్ఞ రామయ్య శర్మ మంత్రోచ్చారణలతో స్థానిక కుందూ నదిలోని పవిత్ర నది జలాలు తీసుకువచ్చి మూల విరాట్ లకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. గ్రామంలోని రైతులు, రైతు కూలీలు, మహిళలు, చిన్నారులు సైతం ఈకార్యక్రమంలో పాల్గొని సుమారు 1100 బిందెల నీటితో స్వామివారికి ప్రత్యేక జలాభిషేకం చేశారు. లోక కళ్యాణం,వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం,సమాజంలో శాంతి,సుభిక్షం కోసం చేపట్టే ఇలాంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అయితే గ్రామ ఆచారం ప్రకారం శ్రీముక్తేశ్వర స్వామి వారికి అభిషేకించిన పవిత్ర నది జలాలు గర్భగుడి నుంచి నేరుగా తిరిగి కుందూ నదిలో కలిసేంతవరకు భక్తులు జలాభిషేకం చేయడం ఇక్కడి ఆనవాయితీ. ఇందుకోసం గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని సుమారు 1100 బిందెల నీటితో స్వామివారికి జలాభిషేకం చేసి వారి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల వారు, శ్రీవీరభద్ర స్వామి, శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీమారేమ్మ దేవి అమ్మవారు, శ్రీ రాములమ్మ అమ్మవారికి కూడ జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

**రైతులకు నష్టం కలగకుండా, ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా సమగ్ర నివేదికలు రూపొందించాలి**

**అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జులై 20 (రిపబ్లిక్ న్యూస్):** ఎల్‌నినో ప్రభావం కారణంగా సంభవించే వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి రైతులు ఎలాంటి నష్టాలు ఎదుర్కోకుండా, వ్యవసాయ ఉత్పత్తి తగ్గకుండా, ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడకుండా అన్ని శాఖలు సమగ్ర ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, జలవనరులు, గ్రామీణ నీటి సరఫరా, ప్రణాళిక, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో మాత్రమే కాకుండా ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా మైక్రో ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా సాగు విస్తీర్ణం, రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, నీటి లభ్యత, భూసార పరిస్థితులు, పంటల నమూనాలు వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న క్రాప్ డేటాబేస్‌ను సమర్థవంతంగా వినియోగించి ప్రతి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధిక నీటి అవసరం ఉన్న వరి, మొక్కజొన్న వంటి పంటల సాగును పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించి, తక్కువ నీటితో సాగయ్యే మినుములు, కందులు, శనగలు వంటి పప్పుధాన్యాలను ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ, బహుళ పంటల సాగు, ఫెర్టిగేషన్, నీటి పొదుపు సాంకేతికతలను రైతులకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా చేరవేయాలని ఆదేశించారు. ఏ విపత్తునైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు బలమైన ప్రణాళిక అవసరమని, అమలు విజయవంతం కావాలంటే ముందస్తు ప్రణాళిక అత్యంత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యానవనం, పశుసంవర్ధక, వ్యవసాయం, మత్స్య, అటవీ రంగాలన్నీ సమన్వయంతో పనిచేస్తే వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ ఖర్చుతో అమలు చేయగల నీటి సంరక్షణ చర్యలు, చెరువుల అనుసంధానం, క్యాస్కేడింగ్ విధానాలు, వర్షపు నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భారీ వ్యయంతో కూడిన ప్రతిపాదనల కంటే తక్షణ ఫలితాలు ఇచ్చే ఆచరణాత్మక ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. పంటలపై ప్రభావం పడితే పశుగ్రాసం కొరత ఏర్పడి పాల ఉత్పత్తి కూడా తగ్గే అవకాశముందని, దీనిపై పశుసంవర్ధక శాఖ ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మత్స్యశాఖ ఉత్పత్తి పెరిగినప్పటికీ నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లో ఉత్పత్తిని నిలబెట్టే వ్యూహాలను రూపొందించాలని సూచించారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా, ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా, బోర్లు, చెరువులు, ఎస్ఎస్ ట్యాంకుల నిర్వహణపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ భూమిని ఏడాది పొడవునా సాగులో ఉంచే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో బ్యాంకులు, బీమా సంస్థలు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణ, పంటల బీమా, నష్టపరిహారం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలి

**గొప్పగా ఆలోచిస్తే గొప్ప వాళ్ళు అవుతారు**

**ఆరోగ్యం, ప్రమాద బీమా, పిల్లల మెరిట్ స్కాలర్షిప్ మొదలగు వాటిపై అవగాహన**

**మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన హోంగార్డు రాయలసీమ రీజియన్ కమాండెంట్**

**రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ హన్మంతు**





**నంద్యాల క్రైం, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఏ.హన్మంతు గారు సోమవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలుసుకున్నారు. అనంతరం హోంగార్డ్స్ దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ కు ఆరోగ్యం, ప్రమాద బీమా, డ్రైవింగ్ లైసెన్స్ వలన ఉపయోగాలు, పిల్లల మెరిట్ స్కాలర్షిప్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని, గొప్పగా ఆలోచిస్తే గొప్ప వాళ్ళు అవుతారని రాయలసీమ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఏ.హన్మంతు అన్నారు. మీరు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అందుకొరకు ముందుగా మీరు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహిస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వ్యక్తి గత ఇన్స్యూరెన్స్ లు కలిగి ఉండాలని సూచించారు. వీలైనంత వరకు దూర ప్రయాణాలకు మోటారు వాహనాలను వినియోగించరాదన్నారు. అంతేకాక మీ పిల్లల జీవితాలు ఉన్నతంగా ఉండాలంటే మంచి విద్యను వారికి అందించాలని తెలియజేశారు. హోంగార్డ్స్ సంక్షేమం కొరకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ముందుగా మీ సమస్యలను అధికారుల దృష్టికి కానీ నా గాని తెలియజేసిన యెడల నేను వాటిని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. అలాగే హోంగార్డ్స్ కు సంబంధించిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. హోమ్ గార్డ్స్ కోసం ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధబలగాల అదనపు ఎస్పి చిన్నికృష్ణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విజయ్ నరసింహ, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి, హోంగార్డ్ ఇన్చార్జులు, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

**మూడో పట్టణ పోలీసుల ముందు హాజరైన నిందితుడికి రిమాండ్**

**మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగింపు**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)** కర్నూలు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దాడి కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కర్నూలు శ్రీరాంనగర్‌కు చెందిన మాసపోగు సునీల్ కుమార్ ఫిర్యాదు మేరకు క్రైమ్.నం.135/2026 కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఈ కేసులో నిందితులైన సందేపోగు కృష్ణ ప్రసాద్ అలియాస్ చిన్ని, శేఖర్, తులసిరాం తదితరులు కలిసి ఈ ఏడాది మే 12వ తేదీ తెల్లవారుజామున శ్రీరాంనగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ సమీపంలో ఫిర్యాదిదారుడిపై కత్తి, ఇనుప రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.కేసు నమోదు అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు ఇప్పటికే ఇద్దరు నిందితులను మే 13న అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మిగిలిన నిందితుల కోసం జిల్లా ఎస్పీ, ఎస్‌డీపీవో పర్యవేక్షణలో మూడో పట్టణ సీఐ పి. శేషయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

ఈ క్రమంలో ప్రధాన నిందితుడు సందేపోగు కృష్ణ ప్రసాద్ అలియాస్ చిన్ని సోమవారం కర్నూలు వీఆర్వో ఎదుట లొంగిపోవడంతో, వీఆర్వో అతడిని మూడో పట్టణ పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది. దీంతో అతడిని కర్నూలు జిల్లా జైలుకు తరలించారు.కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడు (ఏ4) కోసం ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వారిది ధనయజ్ఞం.. మాది జలయజ్ఞం

**ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**

**ప్రాజెక్టులు ఆగిపోవాలని కోరుకునే నాయకుడు జగన్ -ఫ్యాక్షన్ గ్రామాల్లో నీరు అందించి మార్చాం**



**శ్రీ సత్య సాయి సంక్షేమం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీతో పాటు గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో ధనయజ్ఞం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేసే జలయజ్ఞం సాగుతోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. హంద్రీనీవా విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న డ్రామాలకు ధీటుగా శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ హంద్రీనీవా సందర్శన కార్యక్రమాన్ని చేపట్టింది. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో హంద్రీనీవా నీటితో కళకళలాడుతున్న చెరువును పరిశీలించారు. స్థానికంగా ఉన్న రైతులతో వారు మాట్లాడారు. ఎప్పటి నుంచి నీరు వస్తున్నాయి.. ఎవరి హయాంలో మీకు మేలు జరిగిందన్నది ఆరా తీశారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి జిల్లాలో సాగుతున్న హంద్రీనీవా కాలువ పనులు పరిశీలిస్తూ.. స్థానిక రైతులను కలుసుకుంటూ ముందుకు సాగారు.

ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించాలంటూ నీరందించడమే పరిష్కారమన్న ఉద్దేశ్యంతో ఒక యజ్ఞాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా 2014 నుంచి 2019వరకు హంద్రీనీవా కాలువ మొదటి దశను పూర్తి చేసి.. రెండవ దశలో కీలకమైన పనులన్నీ చేశారన్నారు. దాని ఫలితంగానే జిల్లాలో ఎన్నో వందలాది చెరువులకు, చెక్ డ్యాంలకు నీరు అందుతోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తగరకుంట వంటి ప్రాంతాల్లో గతంలో ఫ్యాక్షన్ గొడవల్లో ప్రశాంతత లేకుండా గడిపేవారన్నారు. అలాంటి గ్రామానికి కూడా నీరు అందించి.. ప్రజలంతా వ్యవసాయంలో నిమగ్నమయ్యేలా చేసిన సంఘటన చంద్రబాబుకే దక్కిందన్నారు. ఒక్క తగరకుంట మాత్రమే కాకుండా అనేక గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి కనిపిస్తోందన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి చంద్రబాబు వరకు రాయలసీమ అభివృద్ధి కోసం పనిచేశారని గుర్తు చేశారు. గతంలో ప్రాజెక్టులంటే తన జేబులు నింపుకునే వాటిగా మాత్రమే చూశారన్నారు. కానీ ఇప్పుడు తక్కువ ఖర్చుతో ప్రాజెక్టులను పూర్తి చేస్తున్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. వైసీపీ నాయకుల పర్యటనలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎక్కడైనా ఏ నాయకుడైనా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటారని.. కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రాజెక్టులు ఆగిపోవాలి.. దాని విషయంలో రాజకీయాలు చేయాలనుకుంటున్నారన్నారు. ఇలాంటి నాయకుడు ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. వాస్తవంగా ఏం జరుగుతోందన్నది రైతులు, ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. ఎల్-నినో సమయంలో చెరువుల్లో ఇలా పూర్తి స్థాయిలో నీటితో కళకళ లాడుతున్నాయంటే.. అది చంద్రబాబు ఘనత మాత్రమేనన్నారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టులో కనీసం తట్టెడు మట్టైనా తీశారా అని నిలదీశారు. ఈ రోజు అటు తమిళనాడు బార్డర్ కుప్పం, ఇటు కర్ణాటక బార్డర్ మడకశిర వరకు నీరు తీసుకెళ్తున్నారన్నారు. ఏదైనా మా ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు ... మనమేం చేశామన్నది చూసుకోవాలని పరిటాల శ్రీరామ్ హితవు పలికారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**అనంతపురం సంక్షేమం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని భాష్యం విద్యాసంస్థల్లో సోమవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూపాఠశాల విద్య ప్రతి విద్యార్థి జీవితానికి బలమైన పునాదని అన్నారు. పాఠశాలలో ఏర్పడే స్నేహాలు, ఉపాధ్యాయుల బోధనలు జీవితాంతం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే మంచి సంస్కారం, క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. గురువుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. కార్యక్రమం ముగింపులో ఎస్‌పీఎల్, ఏఎస్‌పీఎల్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌లతో బాధ్యతల స్వీకార ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్, అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా గంప ఆనందం



**రాయికల్ మండలం జులై,20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహకులు ఎలగందుల సత్యనారాయణ, చౌడవరపు లక్ష్మీనారాయణ, పిప్పరి జగన్ నాగమల్ల శ్రీకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి ఎన్నికల్లో ఆర్యవైశ్య పట్టణ శాఖ అధ్యక్షుడిగా గంప ఆనందం ఎన్నికయ్యారు ఆర్యవైశ్య సంఘం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా చింత అశోక్ కోశాధికారి అనశీ తుల సంపత్ ఎన్నికైనట్టు ఎన్నికల కమిటీ కార్య నిర్వాహకులు ఏలుగందుల సత్యనారాయణ చౌడారపు లక్ష్మీనారాయణ పిప్పరి జగన్ నాగమల్ల శేఖర్లు తెలిపారు

## రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం
## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి
### -యాదగిరి బాబు



**జగిత్యాల /రాయికల్, జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):**
బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా జగిత్యాల జిల్లా రాయికల్ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, జిల్లా బీజేపీ అధ్యక్షుడుగా యాదగిరి బాబు ఎన్నికయ్యారు. సోమవారం మోర్చా ఉపాధ్యక్షుడిని, జిల్లా అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**పార్టీ ప్రతిష్ఠను పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలి**
ఈ సందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంస్థాగతంగా బలోపేతం చేయాలని సూచించారు. మచ్చ నారాయణ మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పనిచేస్తానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనరపు భూమేష్, బన్న సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### అంధ విద్యార్థులకు విద్యతో పాటు
## ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలి
### - జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు

**రాయికల్ మండలం జూలై,20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో సుమారు 150 నుండి 200 వరకు అంధ విద్యార్థులు ఉన్నారని జిల్లాలో అంధ విద్యార్థులకు త్వరలో పాఠశాలను ఏర్పాటు చెసి విద్యాతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని జగిత్యాల జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బెక్కెం జనార్దన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అనంతరం జనార్దన్ మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ నుండి అంధులకు దూర భారం తగ్గించి అంధ కళ్లతో ఉన్న వారు ఈ చీకటి ప్రపంచం నుండి కొత్త వెలుగుల ప్రపంచం చూడాలంటే పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించినప్పుడే వీరికి కొత్త ప్రపంచం చూపించిన మార్గదర్శకులం అవుతమని ప్రభుత్వం వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరలో పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమంలో జనసేన జగిత్యాల పట్టణ అధ్యక్షుడు చింత సుధీర్ పట్టణ ఉపాధ్యక్షుడు కిరణ్ సింగ్ సారంగాపూర్ మండల పిఓసి సభ్యులు బెక్కం ప్రవీణ్ మహమ్మద్ ఆజి గుండ్ల రాజు తదితరులు ప్రజావాణిలో పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.






## మెదక్ కలెక్టరేట్ ప్రజావాణి హెల్ప్ డెస్క్ కువినతుల వెల్లువ.
### వివిధ సమస్యలపై ప్రజల నుండి 85 దరఖాస్తుల స్వీకరణ





**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 20( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** సోమవారం ఉమ్మడి జిల్లా ఎల్ –నినో ప్రభావం మంత్రివర్యుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇతర శాఖల అధికారులు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లిన సందర్భంగా అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల హెల్ప్ డేస్ ద్వారా ప్రజావాణి నిర్వహించి ప్రజలు వద్ద నుండి 85 స్వీకరించి దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందని సమస్యలు పరిష్కార దిశగా. కృషి చేస్తున్నట్లు హెల్ప్ డెస్క్ సిబ్బంది తెలిపారు.

## మంత్రి, కలెక్టర్‌ను కలిసిన నూతన డీఎంహెచ్‌వో





**అనంతపురం సంక్షేమం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.
ధర్మవరంలో మంత్రిని కలిసిన సందర్భంగా డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో మాతృశిశు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చడంతో పాటు జిల్లా ఆరోగ్య సూచికను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్‌వోతో కలెక్టర్ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, అనంతపురాన్ని ఆరోగ్య రంగంలో అగ్రస్థానంలో నిలిపేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌ను కూడా డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# జగిత్యాల జిల్ల అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు!!

### మామూళ్లతో నిద్రిస్తు పట్టించుకోని ఆప్కారి, పోలీస్ శాఖలు !!వెంటనే అరికట్టాలి
### జగిత్యాల జిల్లా అంతర్జాతీయ మానవహక్కుల సాంగా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

**రాయికల్ మండలం జూలై,20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో బెల్ట్ షాపు నిర్వహణలో అప్కారి పోలీస్ శాఖ లు మామూల్లు పుచ్చుకొని విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి
జిల్లాలోని అన్ని గ్రామాల్లో బెల్టు షాపుల జోరు వర్ణనాతీతం మద్యానికి బానిసైన కుటుంబాలు వీధిన పడుతున్న పరిస్థితిపైబాధితుల ఆవేదన చాలా తీవ్రమైనది, ఆలోచింపజేసేదిగా ఉందని అంతర్జాతీయ మాన వ హక్కుల సంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ
చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కాకపోవడం వల్లనే ఈ తరహా సమస్యలు ఎదురవుతున్నాయి.
ఈ పరిస్థితికి బాధ్యులు ఎవరు?,
దీనిని ఎలా అరికట్టాలి,? అధికారులను ఎలా నిలదీయాలనేది అంతుచిక్కని విషయం
ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ నిబంధనల ప్రకారం లైసెన్స్ ఉన్న వైన్ షాపులు మాత్రమే మద్యం అమ్మాలి. గ్రామాల్లో బెల్టు షాపులు నడుస్తున్నాయంటే అది అబ్కారీ శాఖ వైఫల్యమే–? చూసీచూడనట్లు వ్యవహరించడం, మామూళ్ల ఆరోపణల వల్లే ఇవి యథేచ్ఛగా సాగుతాయి.
పోలీస్ శాఖ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత. బెల్టు షాపుల వల్ల గొడవలు, రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం విచిత్రంగా మారింది
గ్రామ అభివృద్ధి కమిటీలు (వీడీసీ ) / గ్రామ



పంచాయితీలు: గ్రామాల్లో బెల్టు షాపులు పెట్టకుండా తీర్మానాలు చేసే అధికారం పంచాయితీలకు, వీడీసీ లకు ఉంటుంది. స్థానిక రాజకీయాలు లేదా ఒత్తిళ్ల వల్ల కొందరు వీటిని అడ్డుకోలేకపోతున్నారా .
రాష్ట్ర ప్రభుత్వం: మద్యం అమ్మకాలను కేవలం ఆదాయ వనరుగా మాత్రమే చూస్తూ, నియంత్రణను కఠినతరం చేయకపోవడం ప్రభుత్వాల వైఫల్యంగానే పరిగణించాల్సి ఉంటుంది. కాబట్టి అధికారులు స్పందించక తప్పదు.సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ – 2005): “మీ గ్రామంలో బెల్టు షాపులపై గత ఆరు నెలల్లో ఎక్సైజ్ శాఖ ఎన్ని దాడులు చేసింది? ఎంతమందిపై కేసులు నమోదు చేసింది?“ అని ఆర్ టి ఐ ద్వారా దరఖాస్తుల వివరాలు ఏవి?.
మందుబాబులను ఎలా రక్షించాలి? (నివారణోపాయాలు)
మద్యానికి బానిసైన వారిని కేవలం తిట్టడం లేదా నిందించడం వల్ల మార్పు రాదు. వారిని రక్షించడానికి సామాజికంగా కొన్ని చర్యలు చేపట్టాలి:
డీ–అడిక్షన్ సెంటర్లు (విముక్తి సెంటర్స్ ): మద్యానికి తీవ్రంగా బానిసైన వారిని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ డీ–అడిక్షన్ సెంటర్లలో చేర్పించి కౌన్సిలింగ్, వైద్యం ఇప్పించాలి.
గ్రామాల్లో అవగాహన సదస్సులు: మద్యం వల్ల కలిగే శారీరక, ఆర్థిక నష్టాలపై మహిళా సంఘాలు (ఐకేపీ గ్రూపులు), యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కల్పించాలి.
మహిళా శక్తిని ఉపయోగించడం ఎంతైనా అవసరం ఉంది బెల్టు షాపుల వల్ల ఎక్కువగా నష్టపోయేది మహిళలే. గ్రామంలోని మహిళలంతా ఏకమై బెల్టు షాపుల నిర్వాహకులపై సామాజిక ఒత్తిడి తీసుకురావాలి. అవసరమైతే బెల్టు షాపుల ముట్టడి వంటి శాంతియుత నిరసనలు చేపట్టలాని యూవత కు ఉపాధి అవకాశాలు కల్పించడం ఖాళీగా ఉండటం వల్ల కూడా చాలామంది మద్యానికి అలవాటు పడతారు. యువతకు, ఇతరులకు ఏదైనా పని లేదా స్వయం ఉపాధి మార్గాలు దొరికేలా చూడాలిఅని ఆడెపు రాజమౌళి అన్నారు

## మధుమణి ఉచిత చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సల శిబిరం ప్రారంభం

**:వారం రోజుల శిబిరంలో ఉచితంగా 50 లక్షల విలువ చేసే 100 ఆపరేషన్లు.**
**.వారం రోజులు ఉచిత ఓ పి డి సేవలు,ఉచిత మందుల పంపిణీ -. పదిమందికి ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ**







**నంద్యాల జూలై 20రిపబ్లిక్ న్యూస్**
నంద్యాల మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో, డాక్టర్ మధుసూదనరావు తల్లిదండ్రులు చిత్తలూరి వెంకట శెట్టి, పుల్లమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి ఏటా నిర్వహించే 36 ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో ఘనంగా జరిగింది. మధుమణి ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ ల నిర్వహణలో,ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు,డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారం రోజులలో యభై లక్షల విలువ చేసే వందకు పైగా చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, వారం రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ వారం రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న చెవి ముక్కు గొంతు నిపుణులు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ మాట్లాడుతూ వరుసగా 35 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. వారి సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అన్నారు.
డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో వైద్యం అందించడం అభినందించ దగిన విషయమన్నారు. డాక్టర్ మధుసూదన రావు వైద్య సేవలు వైద్య రంగానికి గర్వకారణం అన్నారు. డాక్టర్ వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ లు అత్యాధునిక వసతులతో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేయడం రాయలసీమ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు.
పదిమందికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ రోహిత్,ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,డాక్టర్ మధుప్రీతి, డాక్టర్ వంశీ, మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్,సింధూ, బొగ్గరపు నాగరాజు , చిత్తలూరి శేషఫణి, ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.
మధుమణి ఆసుపత్రి తరుపున అతిథులను ఘనంగా సత్కరించారు.

# ‘ షైనింగ్ స్టార్స్‘ కి శ్రీకారం చుట్టడం ప్రేరణాత్మకం

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం జేఎన్టీయూ, జులై 20,(రిపబ్లిక్ న్యూస్):**
‘షైనింగ్ స్టార్స్‘ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రేరణాత్మకం అని, విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.అనంతపురం నగరంలోని జెఎన్టీయూ యూనివర్సిటీలో ఉన్న ఎన్టీఆర్ ఆడిటోరియంలో సోమవారం పాఠశాల పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ విద్య శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన “షైనింగ్ స్టార్స్ – 2026“ కింద బహుమతి ప్రధానోత్సవ సభలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితరులతో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

**నవతరానికి అన్ని రకాలుగానూ ప్రభుత్వం సహకారం**
ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ‘షైనింగ్ స్టార్స్ 2026‘ పేరుతో ప్రతిభావంతులైనటువంటి విద్యార్థులకు పురస్కారాలను ఇచ్చేటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినటువంటి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈరోజు టెన్త్ క్లాస్‌లో, ఇంటర్మీడియట్‌లో అద్భుతాలు సృష్టించినటువంటి పిల్లల్ని పిలిచి, వాళ్ళకి నగదుతో పాటు సర్టిఫికెట్లు ఇవ్వడం.. ఆ పిల్లల్లో ఉన్నటువంటి ఉత్సాహాన్ని చూస్తే ఎంత మంచి కార్యక్రమమో అర్థమవుతుందన్నారు. ఇది ఒక ప్రేరణాత్మకంగా విద్యార్థులకు పనిచేస్తోందన్నారు. విద్యారంగాన్ని నూతన ఒరవడిలో తీసుకెళ్తున్నటువంటి వ్యక్తి మంత్రి నారా లోకేష్ అని అన్నారు. ఒకవైపు ప్రైవేట్



పాఠశాలలతో పోటీగా ప్రభుత్వ పాఠశాలల్ని నిలబెట్టి, ప్రైవేట్ వ్యవస్థ కన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైనవి అనేటువంటిది నిరూపించే దిశగా సమూలమైన మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ‘షైనింగ్ స్టార్స్‘ విద్యార్థుల ఊహలకి రెక్కలు ఇవ్వాల్సినటువంటి బాధ్యత ఈరోజు ప్రభుత్వం మీద, సమాజం మీద ఉందన్నారు. ఈ నవతరానికి అన్ని రకాలుగానూ ప్రభుత్వం సహకారంగా నిలబడుతోందన్నారు.

**పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయిలో ఉత్తమ మార్కులు**
ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలు మనం ఇప్పుడు చూస్తున్నామన్నారు. పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారంటే ఇది ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమన్నారు. ఇందులో విద్యార్థుల ప్రతిభతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం చాలా ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ఈ షైనింగ్ స్టార్స్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని.. ప్రభుత్వం అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్




ఓ.ఆనంద్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు “షైనింగ్ స్టార్స్ – 2026“ కింద 20 వేల రూపాయల నగదు బహుమతిని, సర్టిఫికెట్, మెడల్ లను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ సందర్భంగా 192 మంది 10వ తరగతి విద్యార్థులకు, 38 ఇంటర్మీడియట్ విద్యార్థులకు “షైనింగ్ స్టార్స్ – 2026“ కింద 20 వేల రూపాయల నగదు పురస్కారం, సర్టిఫికెట్, మెడల్ లను మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహామూర్తి, డిఈఓ బి.శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఇంటర్మీడియట్ విద్య జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ఎస్వీఎస్.గురువయ్య, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ ఘన సత్కారం...

## 227 మంది మెరిట్ విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు

**కష్టపడి చదివితే విజయమే సొంతం...**

**విద్యార్థులకు మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ పిలుపు**

**ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి...**

**మెరిట్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచన**

**ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం...**

**షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి**

**రూ.20 వేల నగదు ప్రోత్సాహకం,**

**గోల్డ్ మెడల్‌తో 227 మంది విద్యార్థులకు ఘన సన్మానం**







**నంద్యాల బ్యూరో, జూలై 20 (రిపబ్లిక్ న్యూస్):** ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలుస్తారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణం చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాలులో, 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ - 2026" జిల్లా స్థాయి ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ మాట్లాడుతూ ప్రతిభకు ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా ఉండదని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థిని ప్రభుత్వం సమానంగా గౌరవిస్తోందన్నారు. అందిస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని విద్యార్థులు తమ ఉన్నత విద్య కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల త్యాగాలను ఎప్పటికీ మరవకూడదన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, పేద విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యా నాణ్యత పెంపు వంటి అనేక సంస్కరణలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో 16,347 మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా నియమించడం విద్యారంగానికి బలాన్నిచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షలకు తాను ముందు ఇచ్చిన హామీ మేరకు అత్యధిక మార్కులు సాధించిన ఓ విద్యార్థినికి మూడు గ్రాముల బంగారు కమ్మలు అందజేశారు.




జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు ప్రతిభను ప్రోత్సహించేందుకు "షైనింగ్ స్టార్స్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యలో మరింత రాణించి దేశాభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా వారి అభిరుచులు, సామర్థ్యాలకు అనుగుణంగా ఉన్నత విద్యను ఎంచుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే సబ్జెక్టుపై లోతైన అవగాహన, విశ్లేషణాత్మక అధ్యయనం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మౌలిక సదుపాయాల బలోపేతం, 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్లు, 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం', ఉపాధ్యాయులకు ఆధునిక శిక్షణ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ వివరించారు. ఈ నెల 24వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ "షైనింగ్ స్టార్స్" అవార్డు కేవలం నగదు ప్రోత్సాహకం మాత్రమే కాదని, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని అన్నారు. అవార్డులు అందుకున్న వారిలో బాలికలు అధిక సంఖ్యలో ఉండడం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. విద్య కోసం తల్లిదండ్రులు చేసే ప్రతి రూపాయి ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడిగా మారుతుందని, పదో తరగతి లేదా ఇంటర్మీడియట్‌తోనే చదువు ఆపకుండా ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా స్థాయిలో ఎంపికైన పదో తరగతిలో 183 మంది, ఇంటర్మీడియట్‌లో 44 మంది సహా మొత్తం 227 మంది మెరిట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.20 వేల నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ లను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహాన్ని హర్షం వ్యక్తం చేసారు. ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, డిప్యూటీ డిఈఓలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**ప్రజా దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకూడదు**

**పిజిఆర్ఎస్ కు 370 ప్రజా దరఖాస్తులు**

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**







**నంద్యాల బ్యూరో, జూలై, 20 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి అర్జీని నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే నాణ్యతతో బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అర్జీలకు సంబంధించి 5,367 రీఓపెన్ కావడం జరిగిందని అందులో 5,328 పరిష్కారం కాగా ఇంకా 39 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అధికారుల లాగిన్ లో ఎట్ టు వ్యూ అనే పెండింగ్ ఉండకూడదని పలుమార్లు ఆదేశించినప్పటికీ 563 అర్జీలు ఇంకా అధికారులు చూడాల్సి ఉందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన రీఓపెన్ అర్జీలలో ఇంకా 2 పెండింగ్ లో ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 198 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 198 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 33, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 17, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 40, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 46, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 45, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 11గా ఉన్నాయని జాయింట్ కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) బనగానపల్లె మండలం, నందివర్గం గ్రామానికి చెందిన సుబ్బారాయుడుకు సర్వే నెం.325/3లో 0.68 సెంట్లు, 167/1లో 0.70 సెంట్లు, 205లో 2.19 సెంట్లు మొత్తం 3.57 ఎకరాల భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) జూపాడుబంగ్లా మండలానికి చెందిన చిన్న నాగేష్ తనకు వైకల్యం ఉన్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు.

3) మహానంది మండలం, గోపవరం గ్రామానికి చెందిన కోల నాగలక్షమ్మ తనకు గాజులపల్లె పొలిమేరలో సర్వే నెం.891-2డిలో 3 ఎకరాల పొలం కలదని, భూ సర్వేలో మాత్రం ఒక ఎకరా ఉందని రిపోర్ట్ ఇచ్చినారు, మిగతా రెండు ఎకరాల భూమిని కూడా సర్వే చేయించి సర్వే రిపోర్టు ఇప్పించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

# సురక్షితంగా నాలుగేళ్ల చిన్నారిని తల్లి వద్దకు చేర్చిన నంద్యాల పోలీసులు

**ప్రజలు ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలి - జిల్లా ఎస్పీ సునీల్**




**నంద్యాల క్రైం, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):** ఆదివారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవి కనిపించడం లేదని, ఆమె తల్లి బి. కళ్యాణి రాత్రి 9 గంటలకు 112 కాల్ ద్వారా నంద్యాల తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నంద్యాల పోలీసులు అప్రమత్తమై వైఎస్సార్ నగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి సమయం కావడంతో ప్రతి వీధి, ప్రతి ఇంటి పరిసరాలు, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారి సునీల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. గాలింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత, ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక గాలింపు నిర్వహించారు. ఈ క్రమంలో సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించడంతో పాటు డ్రోన్ కెమెరాలు, స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడు వినియోగించి వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న కాలువలు, పొలాలు తదితర ప్రాంతాలను జల్లెడ పట్టారు. జిల్లా ఎస్పీ సునీల్ ప్రత్యేక ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీసుల నిరంతర శ్రమ ఫలితంగా సోమవారం తెల్లవారుజాము సుమారు 6 గంటలకు వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న పొలాల్లో చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించారు. అనంతరం చిన్నారిని ఆమె తల్లి బి. కళ్యాణికి క్షేమంగా అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 ద్వారా వెంటనే సమాచారం అందించడం వల్ల పోలీసులు వేగంగా స్పందించి చిన్నారిని సురక్షితంగా గుర్తించగలిగారని తెలిపారు. ప్రజలు ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, రక్షణ కోసం నంద్యాల జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ గాలింపు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 157 ఫిర్యాదులు స్వీకరణ

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి**

**చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**




**నంద్యాల క్రైం, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమంలో సోమవారం నిర్వహించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ప్రజల నుంచి మొత్తం 157 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. చట్టపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఒకే సమస్యపై ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి సకాలంలో నివేదించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

# మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా కళ్యాణిబాయి



**నంద్యాల క్రైం, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా కళ్యాణిబాయి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మున్సిపల్ కమిషనర్ బి. శేషన్నను మర్యాదపూర్వకంగా కలిసి పలు పరిపాలనా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించే దిశగా సమర్థవంతంగా పనిచేస్తానని కళ్యాణిబాయి పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానన్నారు.

అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణిబాయికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# శాసన సభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన తల్లెం.





**రైల్వే కోడూరు జూలై 20 రిపబ్లిక్ న్యూస్.** రాజంపేట శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని సోమవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు వైఎస్ఆర్సిపి రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షుడు గుంతకల్లు రైల్వే డిఆర్సి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి అన్నారు,ఈ భేటీలో ప్రధానంగా సర్ కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. రాబోయే సర్ 2026 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, బూత్ స్థాయి కమిటీల బలోపేతం, ఓటరు జాబితాలో కొత్త పేర్ల నమోదు తప్పులు సరిదిద్దడం తదితర అంశాలపై చర్చించారు. శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పనిచేసి ఓటర్లకు అవగాహన కల్పించాలని, 100% ఓట్ల నమోదు లక్ష్యంగా పనిచేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి సూచించారు. ఆయన వెంట జిల్లా బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి దీపక్ రెడ్డి, ప్రతాప్ యాదవ్ రైల్వే కోడూరు కు చెందిన నాగభూషణం తదితరులు ఉన్నారు,

# మూడు చక్రాల వాహనాల ఉచిత పంపిణీ

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి పెద్దపీట -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి







**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు.

శ్రీ జిల్లా పుట్టపర్తి రెవెన్యూ భవన్లో సోమవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు మోటారు మూడు చక్రాల వాహనాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి, ఆర్డీఓ సువర్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొత్తం 52 మంది దివ్యాంగులకు రూ.65 లక్షల విలువైన మోటారు మూడు చక్రాల స్కూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు.

**ఉపాధి, విద్య రంగాల్లో మెరుగైన అవకాశాలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు స్వయం సమృద్ధితో జీవించేందుకు అవసరమైన ప్రతి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోంద న్నారు. ఉపాధి, విద్య, రవాణా, సామాజిక భద్రత వంటి అన్ని రంగాల్లో వారికి మరింత మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

**సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అందిస్తున్న ఈ మోటారు వాహనాలు వారి నిత్యజీవితంలో ఎంతో ఉపయోగపడటమే కాకుండా, స్వతంత్రంగా తమ పనులు నిర్వహించుకునేందుకు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

**దివ్యాంగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు**

వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తమ ప్రయాణ అవసరాలు సులభతరం చేసిన కూటమి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ -నినో ప్రభావం మెదక్ జిల్లాలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహణ తీరు బెష్ :మంత్రి వివేక్ వెంకటస్వామి

## ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు గ్రామ గ్రామానా అవగాహన







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సంగారెడ్డి– మెదక్ జిల్లా సమీక్ష సమావేశం తెలంగాణ రాష్ట్రానికి కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీలు మరియు గనుల శాఖల మంత్రి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులఅధ్యక్షతన జరిగింది. ,టూరిజం శాఖ ప్రధాన కార్యదర్శి ,మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి వాణి ప్రసాద్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పత్రిక్ జైన్ , మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్యే నారాయణఖేడ్ సంజీవరెడ్డి,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు ఎమ్మెల్యే సంగారెడ్డి చింత ప్రభాకర్ , సబ్ కలెక్టర్ నారాయణఖేడ్ ఉమా హారతి అదనపు ఎస్పీ సంగారెడ్డి చైతన్య ఇది జిల్లాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని...ఈ పరిస్థితుల్లో రైతాంగం... ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం చేస్తున్నట్లు... అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలన్నారు వ్యవసాయ ఉద్యాన వన అధికారుల సమన్వయంతో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు..

నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎల్

నీ .నో పై అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు కోతుల బెడద ఎక్కువగా ఉండటంవల్ల వాటి నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు పంట నష్టం జరిగిన రైతులకు, నష్టపోయిన రైతులకు, కొంత నష్ట పరిహారం చెల్లించాలన్నారు.

25 వేల రూపాయలు ఎకరానికి అందించే విషయాన్ని కేబినెట్లో చర్చించాలన్నారు.

ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. సింగూరు డ్యాం మరమ్మతుల కోసం అన్ని నీటిని విడుదల చేయడం జరిగిందని, ఎనిమిది టిఎంసిలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులను, త్రాగునీటిని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగుంట & మక్తగూడెం నేరడిగుంట ఎక్స్ రోడ్ పరిసరాల్లో కలుపు మొక్కల నిర్మూలనకు గడ్డి మందు పిచికారీ చేస్తున్న సర్పంచ్









**ఆందోల్ ప్రతినిధి జులై 20 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచే లక్ష్యంతో సర్పంచ్ శ్రీ వొగ్గు సాయికిరణ్ గారి ఆదేశాల మేరకు, నేరడిగుంట ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతాల్లో పెరిగిన కలుపు మొక్కలను నిర్మూలించేందుకు ఈరోజు గడ్డి మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ శ్రీ కోదండ ఈశ్వర్ గారు మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీ వినీత్ గారు సంయుక్తంగా పర్యవేక్షిస్తూ, పనులు నాణ్యతతో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నారు.గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడం, దోమలు మరియు ఇతర క్రిమికీటకాల వ్యాప్తిని నివారించడం, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత విషయంలో గ్రామపంచాయతీ నిరంతరం కట్టుబడి ఉందని, ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఉపసర్పంచ్ శ్రీ కోదండ ఈశ్వర్ గారు మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీ వినీత్ గారు తెలిపారు.

# అధికారులు అంకితభావంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## ఎంపీపీ చీర్ల నాగమ్మ,









**రైల్వే కోడూరు జూలై 20 రిపబ్లిక్ న్యూస్.**

అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అంకితభావంతో పనిచేయాలని ఎంపీపీ చీర్లనాగమ్మ ఉన్నారు, మండల కేంద్రం ఓబులవారిపల్లె లోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె అధికారులను ఉద్దేశించి అన్నారు, చీర్ల నాగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ చివరి సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఎం.వి.ఎన్. రాజేంద్ర పర్యవేక్షణలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల త్రైమాసిక పురోగతి నివేదికలను సమావేశంలో వివరించారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు, వివిధ ధ్రువపత్రాల జారీ, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులపై అధికారులు వివరించారు.రెవెన్యూ శాఖకు సంబంధించి రీ-సర్వే పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని , ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతిని మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున్ రెడ్డి వివరించారు,వెలుగు కార్యక్రమాల అమలుపై ఏపీఎం మల్లికార్జున రాజు మాట్లాడుతూ వెలుగు కార్యక్రమాల అమలు, పనితీరు గురించి సవివరముగా వివరించారు.వెలుగు సిబ్బంది సర్ కార్యక్రమానికి సహకరించి సకాలంలో పూర్తి చేయడం జరిగింది మండల అభివృద్ధి అధికారి ఎం వి ఎన్ రాజేంద్ర వెలుగు అధికారి మల్లికార్జున రాజు అభినందించడం జరిగినది,విద్యాశాఖలో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబం పీఎం సూర్యఘర్ యోజన పథకం, ప్రయోజనాలు,పొందేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.సమాజంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ సుజన్ కుమార్ అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. మైనర్లకు ద్విచక్ర వాహనం నడపడం పట్టుబడితే పేరెంట్స్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు నడిపే అవకాశం ఇవ్వొద్దన్నారు, గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన కోరారు,అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి, పురోగతిని వివరించగా, ప్రజాప్రతినిధులు మండల పరిధిలోని పలు సమస్యలను సమావేశంలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశం ముగింపు సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు చీర్ల నాగమ్మ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో సీనియర్ నాయకుడు సిటీ నాగేంద్ర వై.కోట మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య ఎంపీటీసీలను జడ్పీటీసీ సభ్యులను , ప్రజాప్రతినిధులను పూలమాలవేసి శాలువా కప్పి, జ్ఞాపిక, బహుమతి ఇచ్చి ఘనంగా సన్మానించారు. గత ఐదేళ్లుగా ప్రజాసేవలో అందించిన సేవలను గుర్తిస్తూ ప్రతి ఒక్కరికీ వారి ఫోటోతో కూడిన జ్ఞాపిక (అవార్డు)తో పాటు అందజేశారు. ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు ఎంపీపీ చీర్ల నాగమ్మ ను ఘనంగా సత్కరించు జరిగినదిఅనంతరం సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి విందు ఏర్పాటు చేశారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిడి నాగేంద్ర మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య చలపతి దుర్గాప్రసాద్ మరియు మండలంలోని 22 గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

## ఆర్డీవో కార్యాలయం ముందు జేసీ ఆధ్వర్యంలో ధర్నా






**అనంతపురం / కళ్యాణదుర్గం, జూలై 20,(రిపబ్లిక్ న్యూస్):** ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేరి పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం చేరుకొన్నారు.జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప అధ్యక్షతన ధర్నా జరిగింది.

**కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయం**

ఈ సందర్భంగా సాకే హరి, చెలిమప్ప మాట్లాడుతూ దళిత గిరిజనులకు సంబంధించి వ్యవసాయ భూములు, ఇళ్లుస్థలాలు,స్మశాన వాటిక సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించకపోతే తాహసిల్దార్,ఆర్డీవో కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏళ్ల తరబడి భూ సమస్యల పరిష్కారం కోసం ఎస్సీ ఎస్టీలు కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.దళితుల భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని వారి మీద దాడులు చేసే పరిస్థితి గ్రామాల్లో ఉందన్నారు.చస్తే పూడ్చుకోవడానికి స్మశాన వాటికలు లేని గ్రామాలు ఉన్నాయంటే భారత దేశ అభివృద్ధి ఏ పార్టీతో అర్థం చేసుకోవచ్చున్నారు. కుల వివక్షత నానాటికి పెరిగిపోతూ దళితుల పట్ల అసభ్యకర పదజాలంతో దూషిస్తూ దాడులు జరిగితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని దళితులపైన కౌంటర్ కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు.

**అత్యాచారాలపై నాయకుల, అధికారుల తీరు ఒకేలా ఉంది**

దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలపై రాజకీయ నాయకులు అధికారులు వ్యవహార తీరు ఒకేలా ఉందన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేద్దాం పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ధర్నాకు మద్దతుగా వివిధ సంఘాల నాయకులు అచ్యుత్ సిపిఎం తాలూకా కార్యదర్శి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పే నాయక్ ఎరుకల సంఘం తాలూకా అధ్యక్షులు సుబ్బరాయుడు ప్రసంగించారు. ధర్నాలు రాయదుర్గం జేఏసీ తాలూకా అధ్యక్షులు రాయంపల్లి కృష్ణప్ప కళ్యాణ్ దుర్గం మండలం జేఏసీ అధ్యక్షులు మల్లేపల్లి మధు,కంబదూరు మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్, కుందుర్పి మండల అధ్యక్షులు మారుతి, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు వన్నూరు స్వామి, సెట్టూరు మండల అధ్యక్షులు వెంకటేశు లు జేఏసీ నాయకులు కోడి పల్లి మల్లేష్ మహేష్ లింగ ధీర్లపల్లి మైలారి ప్రకాష్ గొల్లప్ప జయ రాములు చాపరి గంగప్ప డ్రైవర్ సురేష్ మాకోడికి గంగాధర మహేష్ చిన్నంపల్లి పొన్నూరు స్వామి కంబదూరు బాలు,బ్యాంకు నారాయణ, లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.